


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం | 13 సెప్టెంబరు 2025 | పేజీలు 8




## వంద అడుగులకు
# ట్రంకు రోడ్డు విస్తీర్ణం


**పాత మార్కెట్ స్థలంలో దుకాణాల కేటాయింపు, టిడిఆర్ బాండ్లు**

**సమావేశానికి మేయర్‌తో పాటుగా, పలువురు కార్పొరేటర్లు డుమ్మా**

**కొత్తపట్నం రోడ్డు 80 అడుగులకు విస్తీర్ణం**

**పోతురాజుకాలువ ఆధునీకరణ పనులు: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరాభివృద్ధికి కూటమి ప్రభుత్వం, నగరపాలకసంస్థ అడుగులు వేస్తుందని కౌన్సిల్ సభ్యులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. కౌన్సిల్ అత్యవసర సమావేశం డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కౌన్సిల్ సభ్యులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు ఒంగోలు నగరాభ్రివృద్ధే లక్ష్యంగా ట్రాఫిక్ సమస్యకు శాస్వత పరిష్కారం కోసం ప్రజల ఆమోదంతో, వ్యాపారస్తుల సహకారంతో ట్రంకు రోడ్డు చర్చిసెంటర్ నుంచి కీర్తి మెడికల్ షాపు వరకు వంద అడుగుల విస్తీర్ణ పనులు త్వరలో చేపడతామని స్పష్టం చేశారు. ట్రంకురోడ్డు విస్తీర్ణంలో నష్టపోయిన వ్యాపారులకు టిడిఆర్ బాండ్లు అందజేస్తామని చెప్పారు. పూర్తిగా






నష్టపోయిన వ్యాపారస్తులకు పూరచెరువులో షాపు నిర్మించి ఇస్తామని, ట్రంకురోడ్డు విస్తీర్ణం పనులు పూర్తయితే శాశ్వతంగా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం జరుగుతుందని తెలిపారు. నగరాభివృద్ధికి వడివడిగా అడుగులు పడతాయని, విశాలమైన రోడ్లతో పరిశ్రమలు, పెట్టుబడిదారులు ఒంగోలు పట్టణం వైపు ఆసక్తి కలిగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రంకురోడ్డు మాదిరిగా కొత్తపట్నం రోడ్డు 80అడుగుల విస్తీర్ణపనులు చేపట్టనున్నామని, ప్రజలలు, నగరాభివృద్ధికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. నగరాభివృద్ధే లక్ష్యంగా


**మిగతా 6లో**




# పి4లో భాగస్వాములు కావాలి

**మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగం అభివృద్ధి**

**బూదవాడలో 205 మంది హైస్కూలు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ**

**విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్**

పంగులూరు, మేజర్‌న్యూస్: రానున్న సంక్రాంతి పండుగ నాటికి అద్దంకి నియోజకవర్గంలోని ప్రతి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా జె.పంగలూరు మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు 205 సైకిళ్లను ఉచితంగా అందించారు. మేఘా కంపెనీతో పాటు నెదర్లాండ్స్‌కు చెందిన మోర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో పి4 పథకంలో భాగంగా ఈ సైకిళ్లను విద్యార్థులకు ఉచితంగా అందించామని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులతో పాటు అవకాశం ఉన్నవారందరూ పీ4లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. సైకిళ్ల పంపిణీ అనంతరం పాఠశాల విద్యార్థులతో మంత్రి మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ వచ్చే సంక్రాంతి నాటికి ఉచితంగా సైకిళ్లను అందిస్తామని హామీ


**మిగతా 6లో**







జిల్లా ప్రజాప్రతినిధులు లేకుండానే జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం పాత జడ్పీ సమావేశ మందిరంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన తూతూ మంత్రంగా జరిగింది. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లాకు చెందిన అధికారులు మాత్రమే ఈ సమావేశానికి హాజరుతో మమ అనిపించారు. కూటమికి చెందిన నేతలు ఎందుకు హాజరుకాలేదనేది ప్రశ్నార్థకంగా మారింది.

# ప్రభుత్వ ప్రోత్సహంతోనే పరిశ్రమల అభివృద్ధి

**బిజినెస్ ఎక్సలెంట్-2025 ఉత్తమ బిజినెస్ ఎక్స్‌పోర్ట్ అవార్డును అందుకున్న శిద్ధా సుధీర్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్సలెంట్-2025 ఉత్తమ బిజినెస్ ఎక్స్‌పోర్ట్ అవార్డును జ్యోతి గ్రానైట్ ఇండియా ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ సెంట్రల్ జోన్ చైర్మన్ యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన బిజినెస్ ఎక్సలెన్స్‌లో ఉత్తమ బిజినెస్ ఎక్స్‌పోర్ట్ అవార్డును మంత్రుల చేతులమీదుగా అందుకున్న సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అందిన బిజినెస్ ఎక్స్‌పోర్ట్ 2025 అవార్డుకు తమ సంస్థ ఎన్నిక చేసిన జ్యురి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రానైట్ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం మర్చిపోలేమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నూతన తరం జి.ఎస్.టి సంస్కరణ విధానం ప్రవేశపెట్టిన కారణంగా ఆహారం, విద్య, వైద్య, వ్యవసాయం రంగాల అభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణం మెరుగుపడటమే కాకుండా కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నూతన జిఎస్‌టి సంస్కరణ చేపట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ





పెద్దలకు ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే ప్రోత్సహంతో పరిశ్రమలు సంక్షోభం నుంచి సంక్షేమం బాట పట్టిందని అన్నారు. తమ సంస్థకు 2025 ఉత్తమ బిజినెస్ ఎక్స్‌పోర్ట్ అవార్డు రావడానికి సహకారం అందించి అను నిత్యం మాకు మార్గదర్శకులుగా, సంస్థ విజయాలకు చేయూతనందిస్తున్న మా తండ్రి, మా చైర్మన్ శిద్దా రాఘవరావు ప్రోత్సహం మర్చిపోలేమని, అలాగే మా సంస్థ సి.ఓ.ఓ ఎం.శివరామ్, సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జ్యురి సభ్యులు విశ్రాంత ఐఏఎస్ అధికారులు నిమ్మగడ్డ రమేష్‌కుమార్, సత్యనారాయణ, ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, రీసెర్చ్ ఇన్నోవేషన్ సర్కిల్ హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ అజిత్ రగ్నెకర్, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ బి.రాజశేఖర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అమెరికా కుట్రలను తిప్పికొట్టాలి: తాతా సాయిబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలోని పేద దేశాలపై సుంకాల పేరుతో అమెరికా చేస్తున్న దోపిడీ కుట్రను శాంతి కాముఖ దేశాలు తిప్పికొట్టాలని రాష్ట్ర జనతాదాల అధ్యక్షుడు తాతా సాయిబాబు అన్నారు. శుక్రవారం ఆయన భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ భారత్,చైనా,రష్యా,ఉత్తరకొరియా తదితర దేశాలు ఒకే తాటిపై నిలబడి ప్రపంచ శాంతిని నెలకొల్పటంలో సఫలీకృతులు అవుతున్న కూటమి దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమిదేశాలు అమెరికాను ఏకాకినీ చేసి ప్రపంచంలో శాంతి స్థాపనకు కృషి చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కూటమిదేశాలు విడిపోతే అమెరికా చెప్పుచేతలలో ప్రపంచం లోని కొన్ని దేశాలు కీలుబొమ్మ లు గా అమెరికా చేస్తుందని సాయిబాబా అనుమానం వ్యక్తం చేశారు. ప్రపంచంలో శాంతిని కోరుకునే దేశాలు కూటమి దేశాలతో జతకట్టాలని సాయిబాబు కోరారు.



## చిన్నపులివర్రులో యూరియా పంపిణీ

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం నందు చిన్న పులివర్రు రైతు సేవ కేంద్రం నందు270 బస్తాల యూరియా మరియు 200 బస్తాల డి ఎ పి లను మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు మాట్లాడుతూ రైతులకు కావల సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయి అని తెలియజేశారు. రైతు ఎవరు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. కార్యక్రమంకు వ్యవ సాయ శాఖ, రెవిన్యూ శాఖ మరియు కొల్లూరు పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.




## విద్యార్థి దశ కీలకం

నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఇంటర్మీడియెట్ స్థాయిలోనే తమ జీవితాలకు ఓ చక్కని బాట నిర్మించుకోవాలని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఇంటర్మీడియెట్ విభాగం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. సమావేశానికి ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎన్నో కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసికోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి డిజి నాయుడు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## టైఫాయిడ్ వ్యాక్సినేషన్ శిబిరం

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆరోగ్య పరిరక్షణలో ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరఘువయ్య అన్నారు. శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసి యేషన్, రేపల్లె బ్రాంచ్ నిర్వహణలో బయో మెడ్ కేర్ వారి సహాయ సహ కారాలతో రేపల్లె పట్టణంలోని రామకృష్ణ పబ్లిక్ స్కూల్ మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ ఇంకా వివిధ స్కూల్లో అతి తక్కువ రేటుకు కంపెనీ టైఫాయిడ్ వ్యాక్సిన్ ఇప్పించడం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు కూడా సకాలంలో ఇప్పించవలసిందిగా కోరారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యాయని దీంతో విషపూరిత జరాలు కూడా ప్రభలే అవకాశం ఉంది కనుక ముందు జాగ్రత్తగా తమ పిల్లలకు తల్లిదండ్రులు టైఫాయిడ్ డోస్ ఇప్పించాలని కోరారు. ఈ శిబిరాల్లో 500 మంది పైగా విద్యార్థులకు వ్యాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ ఆయా స్కూలు యొక్క ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐడి కార్డులు, ప్లేట్‌లు, గ్లాసులు పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: దాతలు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని దీంతో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయుటకు దోహదపడు తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అన్నారు. మండలంలోని చిన్న ఉయ్యాల వాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారా యణ అధ్యక్షతన పాఠశాల నందు సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధి కారులు కె.రఘురా మయ్య, బి.రమాదేవి హాజరయ్యారు. అతిథులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శులు టి.రాజశేఖర్, మీనిగ శ్రీనులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న ఉయ్యాల వాడకు చెందిన ఎస్ఎంసి చైర్మన్ నారాయణ 30 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ,అయ్యప్ప విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై మాట్లాడుతూ యుటిఎఫ్ కార్యకర్తలు ఎప్పుడూ హక్కుల కోసం మాత్రమే కాకుండా బాధ్యతలను కూడా పంచుకుంటారని దానికి నిదర్శనం ఆర్.నారాయణ అని తెలియజేశారు. రాజంపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్య అనేది ఎంతో విలువైన దని పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపి ంచాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమ ంలో దర్శి మండలం అధ్యక్షులు కె.శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, ముండ్లమూరు అధ్యక్షులు ఎస్.తిరుపతి రెడ్డి, త్రిపుర సుందరిపురం ప్రధానోపాధ్యాయులు భారతి, రాజంపల్లి హెచ్‌యం వెన్నెల శ్రీనివాసరావు, యుటిఎఫ్ కార్యకర్తలు ఎస్.ఏడుకొండలు, కృష్ణ, సుబ్బారావు కిషోర్, షాను లాషా, రాంబాబు, రాజా, చిన్న ఉయ్యాల వాడ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలోని అన్ని కేసులు పరిష్కరించాలి



నగరం, మేజర్‌న్యూస్: పెండింగ్ ఇన్వెస్టిగేషన్, ట్రైల్, ఎన్‌బిడబ్ల్యు, లోక్ అదాలత్ కేసులన్నీ పరిశీలించి, పరిష్కరించాలని ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కె. విజయ ఆదేశించారు. శుక్రవారం ఆమె స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలోని కేసుల విషయమై సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. నూతన మద్యం విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 58 బెల్ట్‌షాపులపై కేసులు నమోదు చేసి, 515 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసికొన్నామని ఆయన చెప్పారు. 6 నాటుసారాయి కేసులు నమోదు చేసి 36.5 లీటర్ల సారా సీజ్‌చేసి 6గురిని రిమాండ్‌కు పంపామన్నారు. 58 బెల్లం ఊట కేసులు నమోదుచేసి 9200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 18 మందిపై కేసులు నమోదు, 70 కల్లు శాంపిల్స్ తీశామని చెప్పారు. అనంతరం నగరంలోని ఎ4 మద్యం దుకాణంలో రికార్డులు, స్టాక్ తనిఖీచేసి, ఎంఆర్‌పీ రేట్లకే మద్యం అమ్మకాలు చేయాలని, సమయపాలన పాటించాలంటూ సిబ్బందికి సూచన చేస్తూ, అందుకు భిన్నంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రైతులు స్లిప్పులు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలంలోని మార్కెట్ యాడ్ ఆవరణలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా యూరియా పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్లిప్స్ ఇవ్వటం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం రైతులు స్లిప్స్ తీసుకొని రేపల్లె టౌన్ లో ఉన్న మన గ్రోమోర్ సెంటర్ నందు ఎరువులు పంపిణీ చేసి ఉన్నారు. అలాగే ది నేడు రేపల్లె మండలానికి యూరియా ఎరువులు రానున్నాయి వాటిలో భాగంగా ముఖ్యంగా మార్కెట్ యార్డ్ లోని జీడీసీఎంఎస్‌కు , నల్లూరి పాలెం గ్రామంలో పంచాయతీ లో, విశ్వేశ్వరం కారు మూ రు బేతపూడి గ్రామమునకు యూరియా ఎరువులు రాను న్నాయన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా ఏ గ్రామాల్లో ఉన్న రైతులు వారు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని వ్యవసాయ శాఖ సిబ్బ ందికి సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో రెవె న్యూ విఆర్వోలు వ్యవసాయ శాఖ సిబ్బంది పోలీసు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: వర్షాకాల ంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండా లని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు సూచించారు. ఫ్రై డే - డ్రై డే సందర్భంగా నేతాజీ మునిసిపల్ హైస్కూల్ లోని విద్యార్థినీ, విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై మునిసిపల్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భ ంగా కమిషనర్ మాట్లాడుతూ కలుషితమైన ఆహారం, నీరు ద్వారా టైఫాయిడ్, కలరా, డయేరియా వ్యాధులు వస్తాయని, అలాగే దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని, అందు వలన తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ అధికారులు విద్యార్థినీ, విద్యార్థులకు వివరంగా తెలియచేశారు. మురుగు కాల్వలలో దోమల నివారణ కొరకు వాడే యాంటీ లార్వల్ ఆయిల్స్ ను స్ప్రే చేసే విధానాన్ని, నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయటం, ఫాగింగ్ ప్రక్రియను విద్యార్థినీ, విద్యార్థులకు ప్రదర్శించి చూపిం చటం జరిగినది. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, నేతాజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. నాగమ్మ, ఉపాధ్యాయురాలు యం. ప్రవీణ మునిసిపల్ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## వైద్య శిబిరం ఏర్పాటు

దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని శివరాజ్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. జ్వరం, జలుబు, దగ్గు వున్న వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్ర మంలో దరిశి అర్బన్ పీహెచ్సీ వైద్యాధికారి కాశీ చేతన్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో మెడికల్ క్యాం పును మానవత స్వచ్ఛంద సేవాసంస్థ పర్యవేక్షణలో నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్పిటల్స్ అధినేతలు బాధం వెంకట హర్షవర్ధన్ రెడ్డి, మేడికొండ మల్లారెడ్డి, సాయి మణింధర్ రెడ్డి డాక్టర్లు ఉచితంగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, చైర్మన్ దేవతి వరప్రసాదరావు, అధ్యక్షులు చీదెళ్ళ బసవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



కొండేపి, మేజర్‌న్యూస్: లౌకిక తత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నా రు. శుక్రవారం సీతారాం ఏచూరి ప్రథ మ వర్ధంతి కార్యక్రమాన్ని మండలం లోని పెరిదేపిలో ఎంఎస్ స్థూపం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొం డయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల పాటు అరుణ బావుటా నీడలో ఏచూరి జీవితం సాగింద న్నారు అన్నారు. ఎర్రజెండా ముద్దుబిడ్డ సిపిఐ ఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈ సందర్భంగా ఆంజనే యులు మాట్లాడుతూ ప్రజల కోసం తన జీవిత సర్వ స్వాన్ని త్యాగం చేసిన యోధులకు మరణం లేదని, ప్రజల హృదయాల్లో జీవించే ఉం టా యని అన్నారు. సిపిఎం మండల నాయ కులు, కార్యకర్తలు లక్కీపోగు పరిశుద్ధ రావు, మల్లెల చిన్న పేతురు, అంగల కుర్తి బ్రహ్మయ్య, ఏ విశ్రాంత, సూరిబాబు, గడ్డం వందనం, పి.శ్రీని వాసరావు, జకరయ్య, ఆనందరావు, ఆశీర్వా దం, కరుణ, ఎం.చిన్నారావు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని 20 వార్డు లో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న సైడు డ్రైన్‌ను పొడిగించాల్సింది గా కోరారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఏఈ శ్రీరామ్ మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ సుభాని, దినకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మంచికలపాడులో బెల్టుషాపులపై గ్రామస్తుల దాడి





## గ్రామంలో మద్యం నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: మండలంలోని మంచి కలపాడు గ్రామంలో 8బెల్టు షాపులు నడుస్తున్నా యని బెల్ట్‌షాపుల వల్ల గ్రామంలో, యువత మద్యానికి బానిసలు అవుతున్నారని, కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, బెల్టు షాపులను తొలగించాలంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోనే మంచికల పాడు గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ స్తులంతా కలిసి గ్రామసభ ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమానికి పంచాయతి కార్యదర్శి అధ్యక్షత వహించారు. గ్రామస్తులంతా కలిసి, పంచాయతీ అధికారులు సమక్షంలో గ్రామంలో ఎక్కడా కూడా మద్యం విక్రయించ కూడదని తీర్మాణం చేసారు. ఎవరైనా గ్రామంలో మద్యం విక్రయిస్తే వారిని ఎక్సైంజ్ అధికారులకు పట్టిస్తామని, కఠిన చర్యలు ఉంటాయని ఏకగ్రీవంగా ఉంటాయని తీర్మానిం చారు. మాజీ సర్పంచ్ పొన్నపల్లి సుబారావు మాట్లాడుతూ మా గ్రామంలో 8 బెల్టు షాపులలో అనాధికారంగా మద్యం విక్రయిస్తున్నారని ఇటీవల స్పందనలో కలెక్టర్‌కి వినతిపత్రాలు ఇచ్చినా అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదని స్థానిక ఎంఎల్‌ఏకి ఈ సమస్యపై అర్జీ ఇచ్చినా స్పందన లేదన్నారు. గ్రామ సభ అనంతరం గ్రామ ప్రజలు గ్రామంలో బెల్టు షాపులు నిర్వహించవద్దు అని మహిళలు రోడ్డెక్కి నిరసన ర్యాలీ నిర్వహించి మద్యం పారబోసారు. మద్యం సీసీలను పగులు కొట్టారు. నేరుగా బెల్టు షాపుల వద్దకు వెళ్లి మద్యం సీసాలను పగులకొట్టి, మద్యం దుకాణం చుట్టూ ఉన్న గ్రీన మ్యాట్లను ధ్వంశం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరికల నాగేశ్వరావు, ఎంపిటీసీ అత్యాల అంకయ్య, మీజీ సర్పంచులు చలువాది శేషమ్మ శ్రీను, పొన్నపల్లి శ్రీను, ఎదుగొండలు, కోరా సుబ్బారావు, యెసెపు, ఉల్లి మసలయ్య, పొన్నపల్లి వెంకటరావుతదితరులు పాల్గొన్నారు.



## స్మశాన స్థలం హద్దులు చూపించాలని వినతి

కొమరోలు, మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని దద్దవాడ గ్రామపంచాయతీ అలసందల పల్లె గ్రామం లో నివసిస్తున్న షెడ్యూల్ కులాలకు సంబంధించిన కాలనీవాసులు తమకు స్మశాన స్థలాన్ని కేటాయించి హద్దులు చూపించాలని శుక్రవారం స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మికి వినతి పత్రాన్ని సమర్పించారు. గతంలో తమ గృహాలకు సమీపంలో ఉన్న స్మశాన స్థలంలో శవాలను పూడ్చి పెడుతుంటే ఆటంకపరుస్తున్నారని, దారిలో కూడా నడవకుండా అటకా యిస్తున్నారని, అంతేకాకుండా పూడ్చిపెట్టిన శవాన్ని కూడా వెలికి తీసి పక్కన పూడ్చేలా తొందర పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తమ సమస్యను పరిష్కరించి స్మశాన స్థలాన్ని కేటాయిస్తూ వాటికి హద్దులను కూడా చూపించి, స్మశానానికి వెళ్లే దానికి రస్తాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని తాసిల్దార్‌కు విన్నవించారు. స్పందించిన తాసిల్దార్ డీ.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్థానిక సర్వేయర్‌ను, వీఆర్వోను పిలిపించి సంబంధిత గ్రామానికి వెళ్లి స్మశాన స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం అమలు చేయాలి

### ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల




బాపట్ల, మేజర్‌న్యూస్‌: రాబోయే శాసనసభ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి రాబోయే శాసనసభ సమావేశాల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలని అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాపట్ల పట్టణం లో బావపూరి విద్యాసంస్థల డైరెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఉన్నవ సుబ్బారావుతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు వెంటనే బీసీ సామాజిక రక్షణ చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని వరప్రసాద్‌యాదవ్ కోరారు.

## టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బాం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్‌: చీరాల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కన్సన్ డిపార్ట్మెంట్స్‌కు పంపించి త్వరగతిన అర్జీలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈప్రజాదర్బార్ కార్యక్రమంలో సుమా రుగా 80 అర్జీలు రాగా, అందులోపెన్షన్ 15 అర్జీలు ఇళ్ల స్థలాలు 60 అర్జీలు ఇతర సమస్యలు 5 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కౌన్సిలర్ సత్యానందం, యర్ర శివ నాగమల్లేశ్వరి, నాగలక్ష్మి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ కాంపిటీషన్లో పంగులూరు విద్యార్థినికి ప్రథమస్థానం




పంగులూరు, మేజర్‌న్యూస్‌: పలు మండలాల విద్యార్థుల కోసం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో పంగులూరు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని నూతల పాటి అల్పిత ప్రథమ స్థానం సాధించినట్లు జడ్పీహెచ్‌ఎస్ పంగులూరు హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. దైవాల రావూరు గ్రామంలో హై స్కూల్ ఆవరణలో శుక్రవారం జరిగిన వివిధ మండలాల సైన్స్ ఫెయిర్ నందు పంగులూరు ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న నూతలపాటి అల్పిత ప్రథమ బహుమతి సాధించినందుకు రూ.4,500 ప్రైజ్ అందుకున్నందుకు పాఠశాల సిబ్బందికి, సైన్సు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈసైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుంద న్నారు. హై స్కూల్ విద్యార్థినికి ప్రథమ స్థానం రావడం పట్ల పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు అల్పితకు అభినందనలు తెలిపారు.

## మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి సర్వీసులపై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో సిడిపిఓ ఆదేశాలతో శుక్రవారం చీమకుర్తి మండలంలో అంగన్వాడి వర్కర్స్ కి, ఏఎన్ఎం లకి, మరియు ఆశాలందరికీ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం నుంచి రక్షణ అధికారి శ్రీలక్ష్మి హాజరై మాట్లాడుతూ పిల్లల సంరక్షణ కొరకు ఆసరాగా నిలిచిన మిషన్ వాత్సల్య పథకం కింద అనాథలైన పిల్లలకు ప్రతినెల రూ.4000లు చొప్పున స్పాన్సర్షిప్, దత్తత, పిల్లల రక్షణ మరియు పిల్లల వసతి గురించి జిల్లా స్థాయిలో అందించబడే సర్వీసులు అన్ని గురించి కూడా క్షుణ్ణంగా వివరించారు దానితోపాటు కిషోర్ బాలికల గ్రూప్స్ ను తయారు చేయడం గురించి మరియు వారితో హైస్కూల్లో ప్రతి మూడవ శనివారం వారితో సమావేశపరిచి పిల్లల యొక్క అవసరాలు, సమస్యలను తెలుసుకో వాల్సిందిగా సమస్యలు ఉన్నచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098నెంబర్‌ను ఉపయోగించు కోవాలని వివరంగా తెలియజేశారు. వన్ స్టాప్ సెంటరు సఖి సెంటర్ నుంచి సుభాషిని, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి, అందించే సర్వీసులు గురించి వివరించారు. మహిళలకు సమస్యల్లో ఉన్న మహిళలకు అండగా నిలుస్తుంది అని భరోసా కూడా కల్పించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు శైలజ, దేవసేన, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధిపై డిఎల్‌డిఓ పద్మావతి రివ్యూ



పంగులూరు, మేజర్‌న్యూస్‌: మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలు సచివాలయాల నందు ఇంటి పన్నులు, సానిటేషన్, స్వామిత్వ, కౌశలం అప్ డేట్ ఈ.కె.వై.సీ, మెయిన్ డేట్ బయోమెట్రిక్ అప్ డేట్, మనమిత్ర, వాట్సప్ గవర్నన్స్ మొదలైన సర్వేలపై డి.ఎల్. డి.ఓ.పద్మావతి రివ్యూ శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్, పంగులూరు పంచాయతీ కార్యదర్శి బి.రాంబాబు, పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ ఆకస్మిక తనిఖీ



బల్లికురవ, మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని బల్లికురవ పోలీస్ స్టేషన్‌ను బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనే యులు శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ఐకి సూచించారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ వెంకట్రావు, ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

## రైతులకు బొప్పాయి సాగుపై శిక్షణ

తర్లుపాడు, మేజర్‌న్యూస్‌: ఓబాయపల్లి గ్రామం తర్లుపాడు మండలంలోని బొప్పాయి సాగు చేసే రైతులకు, ఆత్మ సమస్త సౌజన్యంతో ఉద్యాన రైతులకు బొప్పాయిలో శిక్షణ కార్యక్రమం విశ్రాంతి శాస్త్రవేత్త, ఎన్.ఎస్.ఉద్యాన కళాశాల ప్రిన్సిపాల్, ఆర్.వి.ఎస్.కే.రెడ్డితో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మాట్లాడుతూ బొప్పాయిలో వైరస్ సూక్ష్మ, స్థూల పోషకాల లోపం గమనించడం జరిగినదని తెలియజేశారు. ఉద్యాన పథకాల వివరాల గురించి ఉ ద్యాన అధికారి మార్కాపురం, రమేష్, రైతులకు వివరించారు. ఈ సమావేశంలో ఎన్.ఎస్.అగ్రికల్చర్ కాలేజ్ మార్కాపురం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రత్న ప్రియ, ఉద్యాన సహాయకురాలు సుస్మిత, ప్రజా ప్రతినిధులు రైతు సోదరులు పాల్గొన్నారు.

**పురపాలక సంఘము - చీరాల**

ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం. 3/2025-26/జెటిటి తేది: 11-09-2025
పనుల సంఖ్య: 66 విలువ రూ. 375.71 లక్షలు
1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్‌లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది. 17-09-2025 ఉదయం గం॥ 10:30 నుండి ది. 03-10-2025 ఉదయం గం॥ 11.00 వరకు
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది. 03-10-2025 సాయంత్రం గం॥ 4.00 వరకు మరియు తెరచు తేది. 03-10-2025 సాయంత్రం గం॥ 4.30 కు

కమీషనరు, చీరాల మునిసిపాలిటీ, చీరాల ఫోన్: నెంబరు: 9849906605
తదుపరి వివరముల కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.
సం// కమీషనరు
అద్దంకి పురపాలక సంఘము

సూర్య
www.suryaa.com



# కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ



రేపల్లె, మేజర్‌న్యూస్: సీతారాం ఏచూరి ప్రజా క్షేత్రంలో కమ్యూనిస్టు ఉద్యమంలో ఆదర్శ కమ్యూనిస్టుగా జీవితాన్ని గడిపారని పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి చిక్కాల మణిలాల్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం అగ్ర నాయకులు,అఖిల భారత మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా రాజ్యసభ ఎంపీగా పనిచేశారన్నారు. సీతారాం ఏచూరి మరణం దేశంలో పీడిత ప్రజలు వర్గ పోరాటాలకి తీవ్రమైన లోటు అని,తుదిశ్వాస విడిచే వరకు మార్క్సిస్ట్ దృక్పథంతో,సోషలిజం లక్ష్యంగా పనిచే శారని తెలిపారు. దేశంలో ప్రజల మధ్య మతం,కులం పేరుతో చీలికలు తేస్తూ అధికారమే లక్ష్యంగా నడుస్తున్న నేటి రాజకీయాలా తరుణంలో ఆయన నాయకత్వంలో అనేక సవాళ్లను ఎదు ర్కొని ప్రజా ఉద్యమాలు నిర్వహిం చడంలో ఏచూరి విజయవంతం య్యారని, ఆయన భౌతిక కాయాన్ని కూడా వైద్య పరిశోధనల కోసం ముందుగానే ప్రజ లకు అంకితం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం నేతలు వై.కిషోర్, కె.రమేష్, డి.అగస్టిన్,జి. దానియేలు,వై.నవీన్, కే.గోపి తదితరులు పాల్గొన్నారు.



## అక్షర ఆంధ్ర శిక్షణపై అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామంలో నిరీక్షణ ఉన్న ప్రతి మహిళ అక్షరాసులుగా మార్చాలంటే వాల్ ఇంటర్ పాత్ర చాలా ప్రాముఖ్యత అని ఇంచార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహా రమణమూర్తి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో అక్షర ఆంధ్ర శిక్షణ కార్యక్రమం పై వెలుగు ఏపీఎం డి.జయరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వాళ్ళ మాట్లాడతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు వంటిదని ప్రతి మహిళ విద్య నేర్చుకోవాలని ఉన్నత స్థానానికి ఎదగడానికి అలాగే పురుషులు కూడా విద్య నేర్చుకోవాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో తెలిపారు. 2029 నాటికి నిరక్షరాశులను మన మండలంలో కనిపించకుండా ప్రతి ఒక్కరును అక్షరాసులుగా మార్చేందుకు గ్రామాల్లో వివోఏ ఇలా పాత్ర వాలంటీర్లు పాత్ర ఎంతో ముఖ్యమైనది అని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. ఏపిఎండి జయరాజ్ మాట్లాడుతూ మన మండలంలో 1996 మందిని ఈ ఆర్థిక సంవత్సరంలో నిరక్షరాశులను అక్షరాలుగా మార్చుటకు కలిసిమెలిసి పనిచేసి 8 గ్రామాల్లో వారిని గుర్తించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, ఎనర్జీఎస్ ఏపీవో జ్యోత్స్న పాల్గొన్నారు.



## ఘనంగా డైట్‌లో ముగిసిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు డైట్ కళాశాలలో శుక్రవారంతో ఘనంగా జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలు ముగిసినవి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు సంబంధించి 9 తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 12 కళారూపాలలో విద్యార్థులు ఈ పోటీల్లో ప్రదర్శించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి ఏపీటీఎఫ్ నిరసన ర్యాలీ




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటీఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన వారం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ హనుమంతునిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ర్యాలీ నిర్వహించి తాహసిల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఏపిటిఎఫ్ హనుమంతుని పాడు మండల శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు కె వి సుబ్బయ్య, జి.శ్రీకాంత్, జిల్లా కౌన్సిలర్ పి.మాలకొండయ్య ఆధ్వర్యంలో ర్యాలీ జరిగినది. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జి.శ్రీకాంత్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా, ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్, డిఏ బకాయిలు ఏవి విడుదల కాలేదని, ఆర్థికపరమైన సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకుపోయాయని, ఉద్యోగ ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించిపెండింగ్‌లో ఉన్న 4 డీఏలను తక్షణమే విడుదల చేయాలనీ, సిపిఎస్ విధానాన్ని పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, నియామకం చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్కామెంట్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని, అనవసర యాప్‌లు, అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు కె.రామ్మోహన్, పాకల శ్రీనివాసులు, మోషే, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్ల రెడ్డి, భారతి, జిలానీ బాషా, నాలి వెంకటయ్య, షుఫూరున్, స్వర్ణలత, జైనాబీ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా వాడకంపై రైతులకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణాపురంలో యూరియా వాడకంలో నియంత్రణ గురించి మండల వ్యవసాయాధికారి డి.విజయకుమార్ రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూరియా అవసరం మేరకు తగినంత ఉపయోగించి పంటలను సాగు చేసుకోవాలని, అధికంగా వాడటం వల్ల మొక్కలు పచ్చదనా న్ని కలిగి ఉండి తెగుళ్ల పురుగుల బారినపడతాయని, పూత ఆలస్యం కావడం, గింజలు నాణ్యత కోల్పోవడం, భూసారం దెబ్బతిని, వాతావరణం, నీరు కాలుష్యంగా మారుతాయని తెలిపారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని, పచ్చిరొట్ట ఎరువులు జనుము జీలుగ విత్తనాలు వేసి పూత దశలో కలియదున్నాలని దాని వల్ల భూమిలో నత్రజని పెంపొంది యూరియా వినియోగం తగ్గించుటకు వీలు కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యోగేష్, రమే ష్, అరుణమ్మ, రైతులు పాల్గొన్నారు.



## మాదిగల సభను జయప్రదం చేయండి

రేపల్లె , మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేదీ హైదరా బాదు రవీంద్ర భారతిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో జరిగే మాదిగల కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ కో కన్వీనర్ దున్న రాబర్ట్ మాదిగ కోరారు. శు క్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో గల బాబు జగజ్జీవన్ రావు విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా రాబర్ట్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి వర్గీకరణ కోసం పోరాడమని తెలంగాణలోనూ ఆంధ్ర లోనూ వర్గీకరణ ఆర్డినెన్స్ అమలకు ప్రభుత్వాలు కృషి చేసి నందుకు ధన్యవాదాలు తెలిపారు. దీని అంతటికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం తప్ప ఏ రాజకీయ శక్తి కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ సర్పంచ్ కోన శ్రీనివాసరావు మాదిగ, పట్టణ అధ్యక్షులు ఆలూరు బాపూజీ మాదిగ, ఆదాం మాదిగ, నందేటి తాల మ్మ, బందారు విల్సన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న పెట్రోల్ పంపులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తోంది. శుక్రవారం పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారు పెట్రోల్ పంపుల వద్ద గంటల తరబడి నిలబడి ఉన్నారు. పెట్రోల్ అడిగితే పంపులు పనిచేయడంలేదని కనుక వేచి ఉండాలని అక్కడ పనిచేసే వారు చెప్పారని వాహనదారులు తెలిపారు. పెట్రోల్ బంక్ పనిచేయడానికి గాలి మిషన్, నీరు, పైకప్పు, సరైన ఫ్లోర్ వంటి కనీస సదుపాయాలు ఉండాలి. లేకపోతే అనేక నిబంధనల ఉల్లంఘన, భద్రతా సమస్యలు, లైసెన్స్ రద్దు లేదా జరిమానాలు జరగవచ్చు అనే నిబంధనలు ఉన్న అవేవి చేయకుండా నిబంధనలను ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గాలి మిషన్ వంటి ప్రాథమిక సదుపాయం లేకపోవడం, అలాగే వర్షం వచ్చినా,ఎండ వచ్చినా రక్షణ కల్పించే పైకప్పు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పైగా బంక్ ప్రాంగణంలో ఫ్లోరింగ్ లేకపోవడంతో వర్షకాలంలో బురద, వేసవికాలంలో దుమ్ము వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ప్రతి రోజూ పెట్రోల్ కోసం వచ్చే వాహనదారులు అక్కడ నిలబడి ఉండటమే ఇబ్బందిగా మారింది. ఈ విషయమై ప్రజలు చెబుతున్న పెద్ద కంపెనీ పేరుతో నడుస్తున్న ఈ బంక్ యాజమాన్యం మాత్రం కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడం విచారకరం. ఈ విషయంపై సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి, వాహనదారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.




## సమస్యల పరిష్కరించాలని ఏపిటిఎఫ్ ర్యాలీ


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనవారం కార్యక్రమంలో రెండవరోజు శు క్రవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్ బాబు,జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ పెండింగులో ఉన్న డీఏ బకాయిలు, ఐఆర్ ప్రకటించి పీఆర్సి కమిటీ వేయాలని సిపియస్ రద్దు ఓపియస్ పునరుద్ధరణ చేపట్టాలని తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆటో,టాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు దరఖాస్తుకు ఆహ్వానం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ పథకాలలో భాగమూగా " స్త్రీ శక్తీ "పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం ద్వారా ఆటో రిక్షా,టాక్సీ డ్రైవర్లకు నష్టం కలుగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు,టాక్సీ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15,000 లు ఆర్థిక సహాయం దసరా పండుగ రోజు అందచేయ నున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. శు క్రవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూఆటో డ్రైవర్లు,టాక్సీ డ్రైవర్లు బండి కాగితాలు, ఆధార్, రేషన్ కార్డు,తదితర పత్రాలు తీసుకుని వెంటనే గ్రామ సచివాలయం నందు దరఖాస్తు చేసుకొన వలసినదిగా తెలిపారు. పూర్తి వివరాలు గ్రామ సచివాలయం సిబ్బందిని కలసి తెలుసుకొనగలరని, మరియు ఈ విషయం మీ తోటి వారికి, తెలిసిన వారికి చెప్పి దరఖాస్తులు చేసుకుని అయన కోరారు.

# శ్రీ లక్ష్మీనరసింహ ట్రస్ట్ ప్రారంభోత్సవంలో దామచర్ల సత్య



కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన టువంటి కొండేపిలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ లక్ష్మీ నరసింహ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మారీ టైం బోర్డుచైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఏర్పాటు చేసినటువంటి కొండారెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమద్ది వెంకటేశ్వర్లు, బత్తుల నారాయణస్వామి, కాయేషా తదితరులు పాల్గొన్నారు.



## తూర్పుసత్రం చైర్మన్ తులసికుమారి ప్రమాణస్వీకారం

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం చైర్మన్‌గా గుంటుపల్లి తులసి కుమారి ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్రవర్మ హాజరయ్యారు. కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం తూర్పు సత్రం తరుపున విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. తూర్పు సత్రం కమిటీ చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, డి.శిరీష, ఆవుల వెంకటసుబ్బమ్మ, ఎన్ రమాదేవి, పులివర్తి కిరణ్, పంచాఙ్గుల రుక్మిణి, దేవరకొండ చెన్నకేశవులు, శిఖరం శ్రీను, కే. కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కర్లపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు, గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసైనికులు అంజనేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీకి ఆటంకాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి: సర్పంచ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం మేజర్ గ్రామపంచాయతీ నందు అభివృద్ధికి అడ్డంకులు కలిగిస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకుని పంచాయతీ అభివృద్ధి జరిగేలా చూడాలని సర్పంచ్ శ్రీరాంపద్మావతి అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మావతి మాట్లాడుతూ సిఎస్ పురం పంచాయతీ నందు పాములవారి కాలనీ, బిసికాలనీ పరిసర ప్రాంతాల్లో నీటిసరఫరా చేసేందుకు బావిమోటారుకు సంబంధించి విద్యుత్ కేబుల్ వైర్లు కటింగ్ చేసి దొంగిలిస్తున్నట్లు ఇప్పటివరకు చాలాసార్లు మోటారువైర్లు కటింగుచేసి నీటిసరఫరాకు అంతరాయం కలిగిస్తూ సమస్యలు సృష్టిస్తున్నారని పలుమార్లు పాములకాలనీ పరిసర ప్రాంతాలకు చెందిన అనుమానంగా వ్యక్తులపై స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసినట్లు కొందరు నాయకులు పాములవారి కాలనీ పరిసర కాలనీల ప్రజలకు వత్తాసు పలికి స్టేషన్ నుండి తీసుకురావడం జరుగుతుందని ఈవారంలో కూడా మోటారు కేబుల్ వైర్లు సర్వీసు వైర్లు కట్ చేసి దొంగిలించారని ప్రతిసారి వేలాది రూపాయలు ఖర్చవుతుందని అంతేకాకుండా ప్రజలకు నీటి సరఫరా లేక తీవ్రఇబ్బందులు పడుతున్నట్లు రానున్న రోజుల్లో ఇలాంటి దొంగతనాలు జరగకుండా స్థానిక కాలనీల అనుమానాస్పద వ్యక్తులకు వత్తాసు పలుకుతున్న వారిని హెచ్చరించి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని పోలీసులను కోరుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా పంచాయతీ ప్రభుత్వ స్థలానికి సంభందించి హైకోర్టుస్టే ఉన్నప్పటికీ కొందరు స్థానికులు, గ్రామానికి సంబంధం లేనివారు కొందరు నాయకుల అండ చూసుకుని కావాలని దౌర్జన్యంగా రాత్రివేళల్లో పంచాయతీ ప్రభుత్వ స్థలాలను పేదలపేరుతో ఆక్రమించుకుని చిన్నగుడిసెలు వేసుకుని కొన్నిరోజులకు ఇతరులకు డబ్బులు తీసుకుని అమ్ముకుంటున్నారని అడిగితే లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్టీ కులానికి చెందిన ప్రజాప్రతినిధిని కాబట్టి కొందరు నామీద కావాలని దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తూ పంచాయతీ అభివృద్ధికి ఆటంకాలు కలిగించి సమస్యలు సృష్టిస్తున్నారని ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈసమావేశంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య,పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, జె.లక్ష్మీదేవి ఉన్నారు.


## 14న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఖాజీపాలెం కెవిఆర్, ఎంకెఆర్ కాలేజ్ ఆవరణలో సెప్టెంబర్ 14న బాపట్ల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భోగిరెడ్డి స్వామి రెడ్డి మరియు సెక్రటరీ ఎమ్. వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికలు అండర్-14,16,18,20 విభాగాల్లో బాల బాలికలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలు జిల్లాలోని అథ్లెట్లకు ఓ గొప్ప అవకాశం అని బాలబాలికలకు వినియోగించుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొను బాలబాలికలు 14వ తేది ఉదయం 8 గంటల లోపు హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారానికి ఈ నెంబర్‌లకు 82473 18995, 95423 54041, 74168 25797 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## చిన్నారిని ఆశీర్వదించిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని లంకోజన పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం టిడిపి నాయకులు ఉన్నగిరి వెంకట్రావు, వాణి కుమార్తె ఆరాధ్య శ్రీ మొదటి జన్మదిన వేడుకల్లో దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు. చిన్నారిని డాక్టర్ లక్ష్మీ దంపతులు ఆశీర్వదించారు. డాక్టర్ లక్ష్మీ దంపతులను గ్రామ టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగమణి - సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్‌పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, లంకోజనపల్లి గ్రామ టిడిపి నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# డిగ్రీ విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ విడుదల చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వము డిగ్రీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్‌ను విడుదల చేయాలని గౌతమి డిగ్రీ కళాశాల, ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్, తహసిల్దార్ ఆఫీస్ దగ్గర నిరసన తెలియజేశారు. దానికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి మద్దతు తెలియజేస్తూ ఇలా అన్నారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది మంచి ప్రభుత్వమని విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం కొరకే పరిమితమైందని, వాస్తవాలు చూసుకుంటే విద్యార్థులు రోడ్డెక్కల్సిన పరిస్థితి వస్తుంది డిగ్రీ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కారణంగా అనేక మంది విద్యార్థులు అలాగే డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్లు తీవ్రంగా ఇబ్బందికి గురవుతున్నారు. కాలేజీలు నడపలేక లెక్చరర్స్‌కి వేతనాలు ఇవ్వలేక విద్యార్థుల మీద ఒత్తిడి తెస్తున్నారు కానీ మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులను ఒత్తిడి పెట్టొద్దు మీ కాలేజీలకే ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు పడతాయి. విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు అన్నారు కానీ ఆఫీజు రియంబర్స్మెంట్‌ను విడుదల చేయక పోగా విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు విద్యార్థులు మేనేజ్మెంట్లు రెండు ఇబ్బంది పడుతున్నాయి. కొన్ని డిగ్రీ కళాశాలలో ఐదవ సెమిస్టర్ అధునిక తీసుకొని విద్యార్థులు దగ్గర పరీక్ష ఫీజులతో పాటు కళాశాల ఫీజు కూడా కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న 6400 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఒకవేళ స్పందించిన పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తార స్థాయికి వెళ్లే ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

## ఆర్టీసీ డిఎంగా గురువారెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఆర్టీసీ నూతన డిఎంగా గురువారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను పలువురు సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల ఆర్టిసి డిపోలో ఉన్న సమస్యలుపై దృష్టి పెట్టి డిపో అభివృద్ధికి కృషి చేస్తానని అధికారి గురువరెడ్డి తెలిపారు.

## విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం

**- తహసీల్దార్ వాసుదేవరావు -**

పామూరు, మేజర్‌న్యూస్: విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం అని తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం అక్షరఆంధ్ర పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వాసుదేవరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులో వెనుకపడకుండా చూడటం ప్రభుత్వ లక్ష్యమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మెరుగైన భవిష్యత్తు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గంటా విద్యాసాగర్, సీసీలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com









# వంద అడుగులకు ట్రంకు రోడ్డు విస్తీర్ణం

**మొదటి పేజీ తరువాయి** కూటమి ప్రభుత్వం రహదారులకు అత్యధికంగా నిధులు కేటాయిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం నగరపాలక సంస్థ నిధులు, ప్రభుత్వ నిధులు అభివృద్ధి పేరుతో దోచుకుంటే కూటమి ప్రభుత్వం నగర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని వెల్లడించారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా రెండోసారి గెలిపించుకునేందుకు ఒంగోలు ప్రజల రుణం తీర్చుకునేలా రాబోయే నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఒంగోలు నియోజకవర్గానికి, పట్టణానికి అత్యధికంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. కోట్లాది రూపాయలతో పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు చేపడుతున్నామని చెప్పారు. కాలువకు రెండువైపులా ప్రభుత్వ సహకారంతో రోడ్లు నిర్మించి పార్కులు ఏర్పాటు చేసి పోతురాజు కాలువను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మురికి కాలువ అనేదే లేకుండా పట్టణంలో పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వూరచెరువులో నష్టపోయిన వ్యాపారస్తులకు కాంప్లెక్స్ మాదిరిగా షాపులు నిర్మించి త్వరలోనే నగర పాలక సంస్థ కేటాయిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగరంలో డంపింగ్ యార్డ్ సమస్య శాస్వతంగా పరిష్కరించామని, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి పట్టణంలో బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నామని, ప్రతిరోజూ తాగునీరు అందేలా గుండ్లకమ్మ ప్రాజెక్టు నీరు అందిస్తామని తెలియజేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అర్హులకు సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలన్నింటిని అమలు చేసి ప్రతి ఒక్క లబ్దిదారునికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో 64 అజెండాలను పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం తెలియజేసింది. వంద అడుగులు విస్తీర్ణం చేస్తే 193 దుకాణాలు, 80 అడుగులు విస్తీర్ణం చేస్తే 73 దుకాణాలు పూర్తిగా నష్టపోతున్నారని, వాదందరికీ తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అయితే కొంత మంది దుకాణాల యజమానులు కోర్టుకు వెళ్ళడంతో కోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని, త్వరలోనే మాస్టర్ ప్లాన్ ప్రకారం వంద అడుగుల విస్తరణ పనులను చేపడతామని తెలియజేశారు. నగరపాలకసంస్థ పరిధిలోని నక్ష సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి ప్రాపర్టీ కార్డులను ఇచ్చేందుకు కేంద్ర, ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరపాలకసంస్థ సర్వేలు చేసి రూ.50 కోట్ల వరకు ప్రోత్సాహక నిధులు ఇచ్చేందుకు అంగీకరించిందన్నారు. మొత్తం 50 మంది సభ్యులు ఉండగా 25 మంది మాత్రమే హాజరు అయ్యారు, వైసిపి నుంచి జనసేన పార్టీలో చేరిన కార్పొరేటర్లు ఒకరు ఇద్దరు తప్ప మిగిలిన సభ్యులు అందరూ గైర్హాజరయ్యారు. కోరం సంబంధించిన సభ్యులు సమావేశంలో ఉండడంతో సమావేశాన్ని కొనసాగించారు. ఒంగోలు పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ నగరంగా రాబోయే నాలుగేళ్లలో తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిల్ సభ్యులు, రమణయ్య పాల్గొన్నారు.

## చీమకుర్తిలో క్లస్టర్ మ్యాపింగ్ సర్వీస్ విధానానికి వ్యతిరేకంగా సమ్మె నోటీస్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రామ, వార్డు సచివాలయాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల మేరకు, క్లస్టర్ మ్యాపింగ్ డోర్ టు డోర్ సర్వీస్ విధానానికి వ్యతిరేకంగా చీమకుర్తి మున్సిపాలిటీలోని సెక్రటరీస్ అందరూ ముందస్తుగా సమ్మె నోటీస్‌ని మున్సిపల్ మేనేజర్ రాజు కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని సెక్రెటరీస్ అందరూ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఎపిటిఎఫ్ నాయకుల వినతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని నిరసన తెలియజేస్తూ తహసీల్దార్ లక్ష్మీనారాయణకు ఏపిటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్‌వి ప్రసాద్, మండల శాఖ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి.ఎలీషా, కౌన్సిలర్లు డివి రమణారెడ్డి, ఏ.శ్రీనివాసరావు, బీ.హనుమంతరావు, పి.భవాని, శంకర్ మాగులూరి శ్రీనివాసరావు, నాగుమల్లి రుద్రయ్య, బాలనాయక్, జి.రామకృష్ణ, బాల నాగేశ్వరరావు, షేక్ మస్తాన్వలి, రాంబాబు, తిరుపతి స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## 16, 17 తేదీలలో స్కూల్ గేమ్స్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల స్థాయి అండర్-14, 16 వయసు గల విద్యార్థులకు మండల స్థాయిలో చవట పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించ నున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ తెలిపారు మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.







# పి4లో భాగస్వాములు కావాలి

**మొదటి పేజీ తరువాయి** ఇచ్చారు. ఇప్పటికే కొన్ని మండలాల్లోని పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీని పూర్తి చేశామని, మిగిలిన వారికి కూడా రాబోయే నాలుగు నెలల్లో ఉచితంగా సైకిళ్లను అందిస్తామని తెలిపారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన యూనిఫా రాలు, పుస్తకాలు అందించామన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఎవరూ సరైన రవాణ సౌకర్యాలు లేక చదువుకు దూరం కాకూడదనే అందరికీ సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సైకిళ్లపై పాఠశాలలకు వచ్చేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రయాణ జాగ్రత్తలు చెప్పాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అలవల వీరారెడ్డి, డిఎల్‌డిఓ కె.పద్మజ, తహసీల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూపరాణి, ఎంఈఓ వీరాంజనేయులు, అజిల్‌కుమార్ ట్రస్ట్ వడ్డవల్లి వీర నారాయణ, మండల నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐను సస్పెండ్ చేయాలి

**చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు**

పామూరు, మేజర్‌న్యూస్: సిఎస్ పురం ఎస్సై వెంకటేశ్వర నాయక్, కానిస్టేబుల్ చంద్రనాయక్‌లను సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పామూరులోని సుందరయ్య భవన్ సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన పోలీసులు అవినీతి దందాలలో కూరుకుపోయారన్నారు. వినాయక చవితి పండుగకు ప్రభుత్వం ఉచిత అనుమతులు ఇస్తుంటే ఎస్సై విగ్రహానికి రూ.2 వేలు, డీజేకు రూ.20 వేలు, పాటకచేరీకి రూ.40 వేలు వసూలు చేసి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన చోట బూతులు తిట్టి దాడులు చేయడం శరామామూలైపోయిందన్నారు. సిపిఎం నాయకుడు ఊసా వెంకటేశ్వర్లుపై ఎస్సై చేసిన దాడి పోలీసు వ్యవస్థకే అవమానం అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ పేదలపై రైతులపై అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడే సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే వరకు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఆందోళనలు ముమ్మరం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కోర్టులో ఉన్న కేసులను పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ చేస్తూ రైతులను వేధించడం, నాయకులపై దాడులు చేయడం ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు తగదు అన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ ప్రవర్తనతో




నిజాయితీగా పనిచేసే పోలీసులకు కూడా చెడ్డపేరు వస్తోందన్నారు. సుందరయ్య భవన్ నుంచి సీఐ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు షేక్ షమీ, ఉసా రాజ్యలక్ష్మి, ఎస్.తిరుపతిరెడ్డి, ఎం.రత్నారెడ్డి, యాట వీరనారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ అల్లాబక్ష్, షేక్ కాసిం సాహెబ్, సయ్యద్ గౌస్ బాషా, ఎం. రామయ్య, పొదిలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ రైతులను ఆదుకోవాలి: ఎంపిపి గాయం సావిత్రిరెడ్డి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎం.పి.పి గాయం సావిత్రి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ హార్టికల్చర్/అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారి దృష్టికి హనుమంతునిపాడు మండలంలోని రైతులు పడుతున్న సమస్యలను తీసుకువెళ్లడం జరిగింది.ప్రకాశం జిల్లాలో పండ్ల తోటల పెంపకం ఎక్కువగా ఉంటుంది. కనిగిరి నియోజకవర్గంలోని హనుమంతునీపడు మండలంలో నిమ్మ తోటలు రైతులు దాదాపుగా 1500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు కానీ పంట చేతికి వచ్చే సమయానికి ధర పడిపోతుంది కనీసం పెట్టుబడి పెట్టిన డబ్బులు కూడా రాలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వారు దీనిపై దృష్టి పెట్టి రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని అదేవిధంగా పెట్టుబడి సాయం కింద రైతులకి వెసులుబాటు కలిగించే దానికి ఉపాధి హామీ పనులు కూడా రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, హార్టికల్చర్ పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ ఫెసిలిటీ కూడా కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ వారిని మండలంలో రైతులు పండించిన అపరాలకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



## బుదాల వివాహ మహోత్సవంలో అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలం సిద్ధవరం గ్రామంలో యస్సి పాలెం నందు బుదాల వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులు మార్క్, పరిమళలను గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి రోడ్డు ఎన్.ఎస్.పి కాలనీ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం విశేష అలంకరణ చేశారు. అమ్మవారిని అర్చక స్వాములు బాలకృష్ణ ప్రత్యేకంగా అలంకరణ చేశారు. పురోహితుడు బాలకృష్ణ ఆచారిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామున అభిషేక కార్యక్రమం నిర్వహించి అనంతరం కుంకుమ పూజ కార్యక్రమం జరిపారు. బొంతల అనిల్ కుమార్, మాధురి, సాయి తరుణ్, సాయి జోషిక సుష్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బీసీ గణన చేపట్టి రిజర్వేషన్లు అమలు చేయాలి




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతులకు చెందిన కులాల గణాంక వివరాలు సర్వే చేసి పూర్తి నివేదిక రాష్ట్ర నుంచి కేంద్రానికి వివరాలు పంపితే రానున్న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసేందుకు సులువుగా ఉంటుందని సి.పి.ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ నాయకులు తమ కార్యాలయంలోసమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ నాయకులు డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 14న ఎర్రగొండపాలెం లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగే బీసీ సదస్సును విజయవంతం చేసేందుకు బీసీలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు నాయకులు ఈ సమావేశంలో పాల్గొనాలని శ్రీనివాసులు బిసిగణాంక వివరాలు గ్రామాల్లో సర్వే చేసి సక్రమంగా కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్కు అందజేస్తే రిజర్వేషన్ల ఆధారంగా అందరికీ రాజ్యాంగంలో ఉన్న హక్కును కల్పించవచ్చని ఆయన అన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో జాప్యం చేయడం న్యాయసమ్మతం కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎర్రగొండపాలెం సిపిఐ మండల కార్యదర్శి బి.రామయ్య టైలర్ల సంక్షేమ మండల సెక్రెటరీ బి.వెంకట్రావు సిపిఎం నాయకులు యామర్తి త్రిపురాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రానికి టేబుల్, కుర్చీలు బహుకరణ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని స్థానిక ఇస్లాంపేట అంగన్ వాడీ కేంద్రంలో గురువారం తల్లుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు సీడీపీవో కె.కుమారి సమక్షంలో అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ స్కూల్ పిల్లలకు టేబుల్, కుర్చీలు, జంపకాన తదితర వస్తువులు బహుకరించారు. సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో 3-5 సంవత్సరాల పిల్లలు ఒత్తిడికి గురికాకుండా వారి వయసు ఆధారంగా పీపీ1, పీపీ2 పుస్తకాలు, ఆటపాటల ద్వారా ఆర్ ఎల్ఎం సిలబస్ ప్రకారం పిల్లలకు విద్యను నేర్పిస్తారని తెలిపారు. ఈ వయస్సులో పిల్లలకు 85 శాతం, 8 సం వరకు వంద శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆమె తల్లులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సలోమి, అంగన్వాడీ కార్యకర్త షేక్ శంషాద్ బీ, ఆయా శివలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## వరి, మొక్కజొన్న పై అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఆత్మ ప్రకాశం జిల్లా సౌజన్యంతో పులిపాడు, బసవపురం, పసుపుగల్లు గ్రామంలో రైతులు మొక్కజొన్న, వరి సా గు చేస్తున్న పొలాల్లో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి. హెచ్.వరప్రసాదరావు రైతులకు సూచించారు. పొలాలను సందర్శించి రైతులకు పలు సూచన సలహాలు ఇచ్చారు. గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి నియంత్రణ, మత్తు పదార్థాలపై అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌లో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐఈసి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో హెచ్.ఐ.వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది .ఎలా వ్యాప్తి చెందదు. హెచ్.ఐ.వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ వ్యాధికి చికిత్స లేదు .నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో తెలియచేయడం జరిగింది. క్షయవ్యాధి, సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది. కండోమ్ ఉపయోగం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగ భూషణం రెడ్డిసార్, జి.శోభన్ బాబు, సువర్న లత, ధనలక్ష్మి, జనజీవన కుమార్, శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ,హేచ్.ఓ.సి సిబ్బంది, పిఎం కె.బ్రహ్మయ్య, ఓఆర్‌డబ్ల్యూ భవాని, రిబ్కా, సునీత, కరుణ 110 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు.



## యూరియా పంపిణీ చేసిన సొసైటీచైర్మన్ వెంకటరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల పిఏసీఎస్ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగోగులపల్లె, ఆర్.కె.పల్లె రైతుసేవా కేంద్రాలలో యూరియా, ఎరువులు రైతులకు సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, ఏయంసి డైరెక్టర్ బి.వెంకటరమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకదృష్ఠితో మండలానికి అవసరమైన యూరియాను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు కొందరు కావాలని దురుద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై నిందలు వేయడానికి రైతుల్లో అపోహలు సృష్టిస్తున్నారని మండలంలో రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉన్నట్లు రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లెవెంకటరెడ్డి, బి.వెంకటరమణ, వ్యవసాయ సిబ్బంది హబీబ్ జిలాని, హరీష్, నాయకులు చావా సుబ్బయ్య, కె.సత్యం, జి.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, యన్.నారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిధులతో బాపట్ల మెడికల్ కళాశాల నిర్మించాలని ధర్నా

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ చీరాల నియోజకవర్గం ఇంచార్జ్ చిట్టి మాల సంగీతరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీని ప్రభుత్వ నిధులతోనే నిర్మించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా జి.రాజారావు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైద్య విద్య ఈ కూటమి ప్రభుత్వం అందనీయకుండా చేస్తున్న కుట్రలో భాగమేనని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన చేయడానికి బహుజన సమాజ్ పార్టీ వెనుకాడదని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు జ్యోతి, మండల నాయకులు శివప్రసాద్, ఏసేపు, లక్ష్మి, పార్వతి, వేపూరి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోలు, సర్వేర్ సహకరించాలి: ఇంజినీరింగ్ అసిస్టెంట్లు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాధికంగా గ్రామాలలో స్వామి మిత్ర సర్వే కార్యక్రమం టీంలుగా విభజించిన అందుకు వీఆర్వోలు సర్వేలు సహకరించడం లేదని కావున మా వల్ల కాదంటూ మేము చేయలేమంటూ ఏడు సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేతులు ఎత్తేశారు అంతేకాకుండా శుక్రవారం తాసిల్దార్‌కు పి.మురళి వినతి పత్రం అందజేశారు. ఈ స్వామి మిత్ర సర్వేకు విఆర్వోలు సర్వేలు కీలక పాత్రని వాళ్లు లేకపోతే ఈ కార్యక్రమం చేయలేమని గత నెల రోజుల నుంచి అధికారులు మాపై ఒత్తిడి చేస్తున్నారని అయినప్పటికీ వీఆర్వోలు సర్వేలు సహకరించకపోవడంతో ఈ కార్యక్రమం చేయలేకపోతున్నామని మా వల్ల కాదంటూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేతులెత్తేసిన పరిస్థితి చోటు చేసుకుంది.

## నేడు మంత్రిపాలెంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం



నగరం, మేజర్ న్యూస్: ఉల్లిపాలెం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి మంత్రిపాలెం ఫీడర్ మరమ్మతులు కారణంగా రేపు అనగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మంత్రిపాలెం దాని పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని ఏ డి ఈ.డి శ్యామ్ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మెయిన్ లైన్,సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుం డి మధ్యాహ్నం 2 వరకు భట్టిప్రోలు, అద్దేపల్లి, ఐలవరం, వెల్లటూరు, వేమవరం,సూరేపల్లి,తాతా వారి పాలెం, కోనేటిపురం, పడమటి పాలెం, పల్లెకోన,ఆళ్ళమూడి,రాచూరు గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

# ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. 218 మంది లబ్ధిదారులకు రూ.1,18,43,916 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు తొమ్మిది లక్షల రూపాయిల విలువైన (ఎల్ఓసీ) లెటర్ ఆఫ్ క్రెడిట్లను ఐదుగురు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ విధానం రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్కువ మంది పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యతోనే కొత్త హెల్త్ పాలసీని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థమయినా., ప్రజా సంక్షేమం కోసమే సూపర్ 6 పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.





# భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

ఉలవపాడు, మేజర్‌న్యూస్: పారిశ్రామిక అభివృద్ధి కోసం భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతు కుటుంబా నికి త మ ప్రభుత్వం అండగా ఉంటుందని కందుకూరు నియోజక వర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు భరోసా ఇచ్చారు. గుడ్లూరు మండలం రావూరు గ్రామంలో సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గం త్వరలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామంలో రైతు లకు ఏమైనా భూ సమస్యలు ఉంటే అర్జీలు ద్వారా సమర్పి ంచినచో అధికారులు వాటి సమస్యలను పరిష్క రించి రైతు లకు న్యాయం చేస్తారని తెలిపారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని రైతులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమములో మండల తహ శీల్దార్ విజయభాస్కర్, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'చిన్ని' ప్రమాణస్వీకారం






అద్దంకి, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు గురువారం అట్టహాసంగా జరిగింది. అద్దంకి పట్టణం నుండి డైరెక్టర్ గా నియమితులైన చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు పాల్గొని ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను కార్పొరేషన్ చైర్మన్ కే పట్టాభి, పురపాలక మంత్రి నారాయణ శాలువాతో ఘనంగా సత్కరించారు. వారితో పాటు అద్దంకి నుండి టౌన్ క్లస్టర్ ఇన్చార్జిలు కుందారపు రామారావు, కాకాని అశోక్, గార్లపాటి శ్రీనివాసరావు, చుండూరు మురళి సుధాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కురిచేటి వెంకట్ సుబ్బారావు, సింగరకొండ లక్ష్మీనరసింహస్వామి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ బోజనపల్లి సత్యనారాయణ, నూకల రామాంజనేయులు, తదితర ఆర్యవైశ్యులు అందరం కలిసి ప్రమాణస్వీకారంకు హాజరై చిన్ని శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం మున్నగివారిపాలెం చెందిన ముగ్గురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న అలాగే పెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన తోడేటి స్పందన చికిత్స కొరకు అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి చెక్కు రూపంలో మున్నగివారిపాలెం గ్రామంకు చెందిన పడాల సాంబశివరావు కు రూ 3,75,400 లు,ప్రసాదం శంకర్ కు రూ 30,786 లు,కుర్రి వెంకట కృష్ణ రెడ్డి కి రూ 31,580 లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపం లో తోడేటి స్పందన కు రూ 1,25,000 లు,మొత్తం రూ 5,62,766 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు మరియు ఎల్ ఓ సీ రూపం లో అందచేసిన మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు శుక్రవారం అందించారు.

# తండ్రి వారసత్వం గౌరవంగా నిలబెట్టుకుంటా


- గ్రామ గ్రామాన టిడిపి జెండా ఎగురవేస్తా
- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు
- మీడియా సమావేశంలో టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు



పామూరు, మేజర్‌న్యూస్: మండల టిడిపి బాధ్యతలు స్వీకరించడం నాకు గౌరవంగా గర్వంగా ఉంది. చిన్న వయసులోనే పెద్ద బాధ్యత అప్పగించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అన్నారు. గురువారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీలోని బొల్లా క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ నా తండ్రి స్వర్గీయ బొల్లా మాల్యాద్రి చౌదరి పలు పార్టీలలో అధ్యక్షులుగా చేసిన సేవలు నాకు వారసత్వం. ఆ ఆశీస్సులు ఎమ్మెల్యే ప్రోత్సాహం వల్లే ఈ స్థానంలో నిలబడ్డాను అన్నారు. పువ్వాడి వెంకటేశ్వర్లుతో సంప్రదింపులు జరిపి నన్ను ఎన్నుకున్న ఎమ్మెల్యే ఉగ్ర కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన టిడిపి జెండా ఎగరేలా కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. వైసిపి నేతలు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు ఏడాదిలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత సాధించారన్నారు. కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటాను అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం నాకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి,పందిటి హరీష్, నొస్సం నాగేంద్ర చారి, మన్నం రమణయ్య, పిడుగు శ్రీను, తుపాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా మూడుసార్లు బాధ్యతలు నిర్వర్తించా

- పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: వరుసగా మూడుసార్లు పామూరు టిడిపి మండల అధ్యక్షుడిగా నాకు అవకాశం ఇచ్చినందుకు నేను ఎల్లప్పుడూ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉంటానని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని శేష మహల్ థియేటర్ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన టిడిపి పామూరు మండల అధ్యక్షుడు వల్ల నరసింహారావుకు పువ్వాడి వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో బొల్లా నరసింహారావుకు బాధ్యతలు అప్పగించడం జరిగింది అన్నారు. గ్రామా గ్రామాన టిడిపి జెండా ఎగరాలంటే మనమంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. టిడిపి అంటే నా శ్వాస నాకు వచ్చిన అవకాశాన్ని నిజాయితీగా నిర్వర్తించాను. నాయకత్వం ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకున్నాను. ఇప్పుడు నరసింహారావు ఆధ్వర్యంలో మనం ఒక్కటిగా కదిలితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పామూరు మండలాన్ని పసుపు కంచుకోటగా మలచగలం అని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నేను చేసిన కృషిని మీరు అందరూ గుర్తించినందుకు సంతోషంగా ఉంది. కానీ నా కంటే పార్టీ పెద్దది. మళ్లీ పామూరు ప్రాంతంలో సైకిల్ చక్రాలు గిర్రున తిరగాలి అని ఉత్సాహంగా పేర్కొన్నారు. అనంతరం పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో బొల్లా నరసింహారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు బొల్లా నరసింహా రావు, మాజీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, కొండిశెట్టి రమణయ్య, ఎలమందల రహీముల్లా, పువ్వాడి వెంకటే శ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, నొస్సం నాగేంద్ర చారి, మన్నం రమణయ్య, దయండే శివశంకర్, ఆరెకొండ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అనగాని చొరవతో నీటిసమస్య పరిష్కారం





రేపల్లె, మేజర్‌న్యూస్: సాగు త్రాగునీటి కోసం ఏర్పడిన బాపట్ల కృష్ణా జిల్లాల వివాదానికి రెవెన్యూ ఇరిగేషన్ రివర్ కన్జర్వేషన్ అధికారులు సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం మార్గం చూపారు. రేపల్లె మండలం లంకివాని దెబ్బ రాజు కాల్వ లక్ష్మీపురం కృష్ణాజిల్లా నాగాయలంక మండలం ఈలా చెట్ల దిబ్బ గ్రామానికి మధ్య తాగునీటి వివాదం గత కొంతకాలంగా కొనసాగుతుంది విషయాన్ని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా ఇరువర్గాలకు ఇబ్బంది కలుగకుండా నీటి సమస్య పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీంతో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి మచిలీపట్నం ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి ఇరిగేషన్ అధికారులు రెండు జిల్లాల గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా అదేవిధంగా రేపల్లె మండలంలోని లంకివానిదిబ్బ రాజు కాలువ లక్ష్మీపురం గ్రామాలలో సాగు త్రాగునీటి కొరత లేకుండా నీటి లభ్యత పెంచాలని సూచించారు రాజు కాలవ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణాజిల్లా ఈలాచేట్లదిబ్బకు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీరు అందిస్తున్నారు. అదే అదునుగా చూసి ఈల చెట్ల దిబ్బలోని లోని 1500 ఎకరాల సాగుకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు తీసుకెళ్లడంతో మండలంలోని గ్రామాలలో త్రాగు సాగునీటికి ఎద్దడి ఏర్పడింది. మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ సమక్షంలో సమావేశంలో ఇరువర్గాలకు ఇబ్బందులు లేకుండా సాగు త్రాగునీరు అందించే విధంగా రానున్న వేసవిలో ఎత్తిపోతల పథకం వద్ద షట్టర్ల ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించే విధంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి. ఎస్ సి మోహన్ రావు,ఈ ఈ రవి కిరణ్, ఇరిగేషన్ ఈ ఈ సుధాకర్, డి ఈ ఈ దీన దయాల్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, మాజీ మండల ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్ తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు అధికారులు ప్రజా పతినిధులు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## పీఎం మోడీ పాలనపై బిజెపి శ్రేణుల సంబరం

పొదిలి, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ విజయాలను పురస్కరించుకుని శుక్రవారం బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశ పరిపాలనలో నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, తాజాగా జీఎస్టీ తగ్గింపు వంటి కీలక చర్యలు దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్నాయని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై అగ్రస్థానంలో నిలుస్తోం దన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను పెంచడమే కాకుండా, దేశీయంగా కూడా సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు ధరల పెంపు, మహిళల సాధికారత కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, మైనార్టీ మోర్చా యూత్ లీడర్ షేక్ రఫీ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు ఊరట లభించింది. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మార్చేశాయని అభిప్రాయపడ్డారు. వీరిశెట్టి కాలేజీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని నరేంద్ర మోడీ గారి విజయాలను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సమావేశంలో వెలిగండ్ల జడ్పిటిసి తిరుపతిరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ సమావేశంలో వెలిగండ్ల జడ్పిటిసి పాల్గొని పంచాయతీరాజ్ సర్పంచుల సమస్యల గురించి మాట్లాడటం జరిగింది సర్పంచులు వర్కులు చేసి ఎం.బుక్కులు చేపించుకొని బిల్లు సాంక్షన్ ఆర్డర్ పెట్టిన అవి కాగితాలకి పరిమితమవుతున్నాయని స్టేట్ బడ్జెట్ నుంచి రావాల్సిన నిధులు రావటం లేదని స్టేట్లో విడగొట్టినట్లు చెబుతున్నా ఇక్కడ వాటికి సంబంధించిన అమౌంట్ బ్యాంక్ అకౌంట్‌లో పడట్లేదని అవి మెసేజ్‌లకి పరిమితం అయ్యాయి. ఆ సమస్యను జడ్పీ చైర్మన్ బూచేపల్లి ఎంకమ్మ, మంచి మనసుతో పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: 13వ తేదీ శనివారం 33/11kV., పి. నాయుడుపాలెం.,సబ్ స్టేషన్ వద్ద లైన్ వర్క్ జరుగును. కావున ఉదయం 6.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు సబ్ స్టేషన్ పరిదిలోని విద్యుత్ అంతరాయం కలుగును. కావున పి. నాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిదిలో పి.నాయుడుపాలెం పీఎన్ పాలెం.,బండ్లమూడి మంచికలపాడు చీమలమర్రి, వై.గుడిపాడు మరియు టీ.గుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని చీమకుర్తి,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.




## ప్రభుత్వ నిధులతో బాపట్ల మెడికల్ కళాశాల నిర్మించాలని ధర్నా

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తాసిల్దార్ కార్యాల యం ఎదుట శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ చీరాల నియోజకవర్గం ఇంచార్జ్ చిట్టి మాల సంగీతరావు ఆధ్వర్య ంలో ధర్నా నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీని ప్రభుత్వ నిధులతోనే నిర్మించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా జి.రాజారావు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైద్య విద్య ఈ కూటమి ప్రభుత్వం అందనీయకుండా చేస్తున్న కుట్రలో భాగమేనని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన చేయడానికి బహుజన సమాజ్ పార్టీ వెనుకాడదని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షు రాలు జ్యోతి, మండల నాయకులు శివప్రసాద్, ఏసేపు, లక్ష్మి, పార్వతి, వేపూరి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌బిఎన్‌ఆర్‌ఎంలో హిందీ దివస్

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాలలో శుక్రవారం హిందీ దివస్ ను కరస్పాండెంట్ బంధువుల నారాయణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి అధ్యక్షత వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రేవతిలు హిందీ ప్రాముఖ్యతను గురించి సభలో విద్యార్థులకు తెలియజేస్తూ మన దేశ జాతీయ భాష అయినా హిందీని తప్పక నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే అకాడమిక్‌గా అన్ని తరగతులకు హిందీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని







వివరించడం జరిగింది. అనంతరం హిందీ ఉపాధ్యాయులు విద్యా ర్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. హిందీ దివస్ సందర్భ ంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలు, వకృత పోటీలు, సంస్కృతిక పోటీలు హిందీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించి, ఉత్తమ ప్రతిభను కనబ రిచిన విద్యార్థులకు అభినందించి, బహుమ తులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే చక్కటి గుర్తింపు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉద్యోగులు క్రమశిక్షణ, నైపుణ్యాలతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలకు పరిష్కారాలు కనుగొనుచూ జాబ్ సాటిస్ఫాక్షన్ పెంపొందించుకుంటే తగిన గుర్తింపు వస్తుందని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ కమిషనర్ రేవు ముత్యాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం శిక్షణ పొందు తున్న ఎంపిడిఒలు మరియు డిప్యూటీ ఎంపీడీవోలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులను నిర్వర్తించే ప్రతి దశలోనూ సవాళ్లు ఎదురవుతాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కరించగలగాలి,ఏ వనరులు లేని వారికి, ప్రభుత్వ ఉద్యోగుల సహాయం, అవసరం ఉన్నవారికి, ఎక్కువ గుర్తింపు నోచుకోని వారికి ప్రభుత్వ సేవలు




అందచేయుట ద్వార ఉద్యోగ జీవితం సంతృప్తికరంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణ ద్వారా పరిపాలన నియమావళిపై స్పష్టంగా అవగాహన పెంపొందించి మార్పులతో కూడిన మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిసి ప్రిన్సిపల్ డి.వెంకటరావు, ప్రొఫెసర్ జెడి అడ్మిన్ ఏపీ ఎస్ఐఆర్‌డి.కె.ఎస్ వరప్రసాద్, గుంటూరు జడ్పి సిఇఒ జ్యోతి బసు, డిపిఓ పల్నాడు ఎస్‌వి నాగేశ్వర్ నాయక్, పిడి డిఆర్డిఏ బాపట్ల కె.శ్రీనివాసరావు, ఇటిసి వైస్ ప్రిన్సిపల్ పి.పద్మజ, డిడిఒ సి.హెచ్ విజయలక్ష్మి, ఏపీడి డ్వామ బి.సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ప్రజలను కాపాడటంలో లోకేష్ బాబు సూపర్ సక్సెస్



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నేపాల్‌లో ప్రమాదవశాత్తు చిక్కుకున్న ఏపీ ప్రజలను సురక్షితంగా తిరిగి ఆంధ్రప్రదేశ్ కి తీసుకువచ్చి మంత్రి నారా లోకేష్ సూపర్ సక్సెస్‌గా నిలిచారని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగు వారిని క్షేమంగా ప్రత్యేక విమానాల్లో స్వస్థలాలకు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని నేపాల్‌లో జరుగుతున్న హింసాకాండతో నలిగిపోతున్న సమయంలో వారిని కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ప్రజలందరికీ గుర్తుండిపోతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరి తరపున నారా లోకేష్ బాబుకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, జంగిలి రాముడు, శివ నాగమల్లేశ్వరి, పిక్కి నారాయణ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ చేసిన సొసైటీచైర్మన్ వెంకటరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల పిఏసీఎస్ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగోగులపల్లె, ఆర్.కె.పల్లె రైతుసేవా కేంద్రాలలో యూరియా, ఎరువులు రైతులకు సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, ఏయంసి డైరెక్టర్ బి.వెంకటరమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకదృష్టితో మండలానికి అవసరమైన యూరియాను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు కొందరు కావాలని దురుద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై నిందలు వేయడానికి రైతుల్లో అపోహలు సృష్టిస్తున్నారని మండలంలో రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉన్నట్లు రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు.



## ఉద్యోగుల,ఉపాధ్యాయల సమస్యలను పరిష్కరించాలి: ఏపీటీఎఫ్

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహాసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహాసిల్దార్ ఏ సురేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. పెండింగ్ లో ఉన్న డీ.ఎ లను వెంటనే విడుదల చేయాలని, సి.పి.ఎస్ రద్దు చేసి, మెమో నెంబర్ 57ను తక్షణం అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ను నియమించి ఐ.ఆర్ ప్రకటించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు కె. తిరుమల ,పొదిలి మండలం ప్రధాన కార్యదర్శి మంచికల కోటేశ్వరావులు మాట్లాడుతూ ఈ.హెచ్.ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని , యాప్ లను, అసెస్మెంట్ బుక్లెట్ విధానాలను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల అధ్యక్షులు తాళ్లూరి రామారావు , ఏ పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆదినారాయణ, కొనకన మిట్ల మండల ప్రధాన కార్యదర్శి తోట యోగి రాములు, సభ్యులు ఎంవి నారాయణ,ఈ. శ్రీనివాసరావు,ఏ తిరుపాలు, మాల్యాద్రి,టీవీ మురళి,పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రానికి టేబుల్, కుర్చీలు బహుకరణ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని స్థానిక ఇస్లాంపేట అంగన్ వాడీ కేంద్రంలో గురువారం తల్లుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు సీడీపీవో కె.కుమారి సమక్షంలో అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ స్కూల్ పిల్లలకు టేబుల్, కుర్చీలు, జంపకాన తదితర వస్తువులు బహుకరించారు. సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో 3-5 సంవత్సరాల పిల్లలు ఒత్తిడికి గురికాకుండా వారి వయసు ఆధారంగా పీపీ1, పీపీ2 పుస్తకాలు, ఆటపాటల ద్వారా ఆర్ ఎల్ఎం సిలబస్ ప్రకారం పిల్లలకు విద్యను నేర్పిస్తారని తెలిపారు. ఈ వయస్సులో పిల్లలకు 85 శాతం, 8 సం వర కు వంద శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆమె తల్లులను అభినందించారు. సూపర్వైజర్ సలోమి, అంగన్వాడీ కార్యకర్త షేక్ శంషాద్ బీ, ఆయా శివలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్కవరం గ్రామంలో తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రీకాంత్ రెడ్డి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎవరైనా జ్వరము జలుబు దగ్గు వంటి లక్షణాలు కలిగి ఉంటే గ్రామంలో ఉన్నటువంటి ఆశ కార్యకర్తలు ఏఎన్ఎం సంప్రదించి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు టైఫాయిడ్ మలేరియా డెంగు వంటి వ్యాధులు సంబంధించిన లక్షణాలు కలిగి ఉంటే వెంటనే తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని వేడి ఆహారంతినాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఇఓ చంద్రశేఖర్ ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ నిరసన




దర్శి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఏపీటీఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా దర్శి మండల ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో దర్శి మండలం డిప్యూటీ తహసిల్దార్ వి.వెంకటేశ్వర్లుకి మెమోరాండం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ దర్శి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తూము శ్రీనివాసరావు, నక్కా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డి, ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని, మేము 57ను తక్షణ అమలు చేయా లని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను మంజూరు చేయాలని, 12 పిఆర్‌సి కమిషను నియమించాలని, అన్ని రకాల యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## తహసీల్దార్‌కు ఎపిటిఎఫ్ నాయకుల వినతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని నిరసన తెలియజేస్తూ తహసీల్దార్ లక్ష్మీనారాయణకు ఏపిటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్‌వి ప్రసాద్, మండల శాఖ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి.ఎలీషా, కౌన్సిలర్లు డివి రమణారెడ్డి, ఏ.శ్రీనివాసరావు, బీ.హనుమంతరావు, పి.భవాని, శంకర్ మాగులూరి శ్రీనివాసరావు, నాగుమల్లి రుద్రయ్య, బాలనాయక్, జి.రామకృష్ణ, బాల నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, రాంబాబు, తిరుపతి స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## 16, 17 తేదీలలో స్కూల్ గేమ్స్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల స్థాయి అండర్-14, 16 వయసు గల విద్యార్థులకు మండల స్థాయిలో చవట పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించ నున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ తెలిపారు మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఎస్‌ఐను సస్పెండ్ చేయాలి


**చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు**

పామూరు, మేజర్‌న్యూస్: సిఎస్ పురం ఎస్సై వెంకటేశ్వర నాయక్, కానిస్టేబుల్ చంద్రనాయక్‌లను సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పామూరులోని సుందరయ్య భవన్ సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన పోలీసులు అవినీతి దందాలలో కూరుకుపోయారన్నారు. వినాయక చవితి పండుగకు ప్రభుత్వం ఉచిత అనుమతులు ఇస్తుంటే ఎస్సై విగ్రహానికి రూ.2 వేలు, డీజేకు రూ.20 వేలు, పాటకచేరీకి రూ.40 వేలు వసూలు చేసి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన చోట బూతులు తిట్టి దాడులు చేయడం శరామామూలైపోయిందన్నారు. సిపిఎం నాయకుడు ఊసా వెంకటేశ్వర్లుపై ఎస్సై చేసిన దాడి పోలీసు వ్యవస్థకే అవమానం అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ పేదలపై రైతులపై అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడే సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే వరకు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఆందోళనలు ముమ్మరం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కోర్టులో ఉన్న కేసులను పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ చేస్తూ రైతులను వేధించడం, నాయకులపై దాడులు చేయడం ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు తగదు అన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ ప్రవర్తనతో




నిజాయితీగా పనిచేసే పోలీసులకు కూడా చెడ్డపేరు వస్తోందన్నారు. సుందరయ్య భవన్ నుంచి సీఐ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు షేక్ షమీ, ఉసా రాజ్యలక్ష్మి, ఎస్.తిరుపతిరెడ్డి, ఎం.రత్నారెడ్డి, యాట వీరనారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ అల్లాబక్ష్, షేక్ కాసిం సాహెబ్, సయ్యద్ గౌస్ బాషా, ఎం. రామయ్య, పొదిలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలి

పామూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పామూరు తహసీల్దార్ ఆర్.ాావాసుదేవరావుకు వినతిపత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, కార్యదర్శి షేక్ ఖాజా మస్తాన్, జిల్లా కౌన్సిలర్ మచ్చ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మచ్చ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15నెలలు దాటినా ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్, డీఏ బకాయిలు విడుదల కాలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుదల చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. మెమో 57 అమలు, 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు కొనసాగనున్నాయని, ఉపాధ్యాయులు అందరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రహ్మాన్, నరేంద్ర, బాలాంజనేయులు, వినోద్, ఇశ్రాయేలు, సయ్యద్ ఖాదర్ వలి, టీ.రమేష్, సురేష్, ఇర్మియ, ఖాజా, ఓంకారం, గణేష్, ముప్పూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో క్లస్టర్ మ్యాపింగ్ సర్వీస్ విధానానికి వ్యతిరేకంగా సమ్మె నోటీస్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రామ, వార్డు సచివాలయాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల మేరకు, క్లస్టర్ మ్యాపింగ్ డోర్ టు డోర్ సర్వీస్ విధానానికి వ్యతిరేకంగా చీమకుర్తి మున్సిపాలిటీలోని సెక్రటరీస్ అందరూ ముందస్తుగా సమ్మె నోటీస్ ని మున్సిపల్ మేనేజర్ రాజు కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని సెక్రెటరీస్ అందరూ పాల్గొన్నారు.

## 18న చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీన ఉదయం 11 గంటలకు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలని, మండల స్థాయి అధికారులందరూ వారివారి ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర కోరారు.

## మెడికల్ కళాశాలను ప్రభుత్వం నిర్వహించాలి: మాజీ ఎమ్మెల్యే కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీ బాధ్యతలను ప్రభుత్వం పూర్తిగా నిర్వర్తించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. శుక్రవారం బాపట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17మెడికల్ కళాశాలలు శంకుస్థాపన చేశారని వాటిలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అడ్మిషన్లు ప్రారంభించారని వాటి ఆధారాలతో సహా మీడియా ముందు చూపించామన్నారు. ఆగి ఉన్న మెడికల్ కాలేజీలు నిర్మాణం చేయలేక పోవడం కూటమి ప్రభుత్వం దౌర్భాగ్యం చెప్పారు. ఈ బాపట్ల మెడికల్ కాలేజీ పేదవాడి ఆస్తి దీనిని ప్రైవేటీకరణ చేస్తే ఇటువంటి పోరాటాల కైనా సిద్ధం అని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని అడ్వకేట్ మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల బస్సు ఢీకొని చిన్నుకొని జనార్దన్ రావు (హైకోర్టు అడ్వకేట్) మృతి చెందిన సంఘటన బాపట్లలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్ళితే బాపట్ల రైల్వే స్టేషన్ నూతన ద్వారం వద్ద ద్విచక్ర వాహనాన్ని బస్ ఢీ కొట్టింది. బస్ ఢీ కొన్న వ్యక్తిని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. డాక్టర్లు సిఫారసు మేరకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్న చిన్నుకొని జనార్దన్ రావు కొద్దిసేపటి క్రితం మృతి చెందారు.

## గొప్ప మనస్సు చాటుకున్న హోంగార్డ్స్ రిజర్వ్ ఎస్సై శ్రీకాంత్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా హోంగార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ తన ఉదార మరొకసారి చాటుకున్నారు. హెచ్‌జి 135 శ్రీనివాస్ అతని భార్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని తన వంతు సాయం నగదు రూపంలో అందించారు.

